# అధికారం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తాం

## ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



హబ్సిగూడ డివిజన్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, నాయకులు

రామంతాపూర్, నవంబర్ 16 : అధికారం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తానని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం హబ్సిగూడ డివిజన్‌లోని వీధినంబర్ 1 లో పాదయాత్ర చేపట్టి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఇంటింటా తిరుగుతూ తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అహర్నిషలు కష్టపడి ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని, ఆయనకు మనందరం మద్దతు తెలుపాలన్నారు. ఉప్పల్ నియోజక వర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ పాదయాత్రలో బండారి లక్ష్మారెడ్డికి ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు కైలాస్‌పతి గౌడ్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ బీవీ చారి, యాదగిరి, పాలకూర సరితాగౌడ్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

*బీఆర్ఎస్ గెలుపు ఖాయం..*

చర్లపల్లి, నవంబర్ 16 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జుననగర్ కాలనీ, బీఎన్‌రెడ్డినగర్, ఈసీనగర్ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..చర్లపల్లి డివిజన్‌లో చేపడుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తుందని, బీఆర్ఎస్ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ అందించేందుకు డివిజన్‌లో ప్రచారంను ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, కనకరాజు గౌడ్, పాండాల శివకుమార్‌గౌడ్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, జాన్‌రెడ్డి, సారా అనిల్, శ్రీకాంత్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, సానెం రాజుగౌడ్, రాజేశ్ వంశరాజు, జయకృష్ణ, చల్లా వెంకటేశ్, కడియాల శ్రావణ్‌కుమార్, లక్ష్మారెడ్డి, కుచ్చర్ల రాజు, కొమ్ము సురేశ్, కడియాల బాబు, కొమ్ము రమేశ్, సానెం రాజుగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, సుభాష్, మురళి, తన్వీర్, వెంకట్‌రెడ్డి, నజీర్, పుష్పలత, అలీ, బాల్‌నర్సింహా, నవనీత, సత్తెమ్మ, లలిత, సోమయ్య, ముత్యాలు, శ్రీనివాస్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

*భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి..*




అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మంగళహారతులు ఇస్తున్న మహిళలు

మల్లాపూర్, నవంబర్ 16 : ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని మల్లాపూర్ డివిజన్ నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్‌నగర్, దత్తాత్రేయనగర్, మల్లికార్జుననగర్ కాలనీలలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల కర పత్రాలను అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కా లనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

*మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో.....*

ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఫేజ్–1లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డిలు గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, అభివృద్ధి సంక్షేమ పథకాల కర పత్రాలను అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకు లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్, బీఎన్‌రెడ్డినగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి



మల్లాపూర్ దత్తాత్రేయనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

## బండారికి మద్దతు..



బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి మద్దతు తెలుపుతున్న రేపాక కుమారస్వామి

రామంతాపూర్, నవంబర్ 16 : రామంతాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు రేపాక కుమారస్వామి గురువారం ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని కలిసి.. మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. అనారోగ్యకారణాల వల్ల ఇంట్లోనే ఉన్నానని , తన రక్తంలోనే బీఆర్ఎస్ ఉందన్నారు. బండారి లక్ష్మారెడ్డి గెలుపుకోసం తనవంతు కృషి చేస్తానన్నారు. రామంతాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని.. ఆయన గెలుపు ఖాయమన్నారు.

## మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలో ప్రచారం..



బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు వివరిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్, నాయకులు

## బీసీఏ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 16: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ (సీబీసీఎస్) మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, రెండు, నాలుగో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈ నెల 29వ తేదీ లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## మాస్టర్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 16: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మాస్టర్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ (హియరింగ్ ఇంపెయిర్‌మెంట్, ఇంటెలెక్చువల్ డిజేబిలిటీ) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 21 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## ప్రచారంలో పిల్లలను వినియోగించొద్దు..

కాచిగూడ, నవంబర్ 16: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా 14 ఏండ్ల లోపు పిల్లలను అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు వాడుకుంటున్నాయని ప్రేరణ బాలల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కెనపల్లి లక్ష్మణాచారి రోపించారు. బుధవారం కాచిగూడలో లక్ష్మణాచారి మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలే ఎన్నికల ప్రచారంలో పిల్లలను మైకులు, పార్టీ జెండాలను పట్టుకోవడానికి వాడుకోవడం సిగ్గుచేటని, ఇలాంటి చర్యలు చట్టరీత్యా నేరమని ఆయన హెచ్చరించారు. పిల్లలను ఎన్నికల ప్రచారానికి వాడుకోవద్దని బాలల హక్కుల కమీషన్ సూచించినప్పటికీ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఈ విషయమై త్వరలో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ ఫీడర్ల మరమ్మతు

మేడ్చల్, నవంబరు 16 : మండల పరిధిలోని డబిల్‌పూర్ 11కేవీ ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించనున్న కారణంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో కోత విధిస్తున్నామని, గ్రామంలో గృహ, పరిశ్రమ, వ్యవసాయ కనెక్షన్లకు కరెంట్ ఉండదని పేర్కొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అండ

కీసర, నవంబర్ 16: భవన నిర్మాణ కార్మికురాలు రాధ మృతి చెందడం చాలా బాధకరమని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంచాల పాపయ్య అన్నారు. కీసర మండలం రాంపల్లి గ్రామంలో నివాసం ఉండే రాధ గురువారం మృతిచెందింది. ఆమె కుటుంబీకులకు మంచాల పాపయ్య రూ.10వేల ఆర్థిక సాయం చేశారు.

## ఎన్నికల ఖర్చును సమర్పించాలి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబరు 16: ఎన్నికల్లో ప్రచారానికి సంబంధించిన ఖర్చును ఎప్పటికప్పుడు సమర్పించాలని అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య ఉప్పల్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులకు సూచించారు. పరిశీలకులు చేసిన ఖర్చును వివరాలను పరిశీలిస్తారన్నారు. ఈనెల 19న, 23, 27న ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలకు ఉప్పల్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమర్పించాలన్నారు. అభ్యర్థులు ఈ విషయంలో అతిక్రమణలకు పాల్పడితే చర్యలకు ఎన్నికల కమిషన్‌కు నివేదిక సమర్పించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

మేడ్చల్, నవంబరు 16: రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డబిల్‌పూర్ గ్రామంలో జరిగింది. డబిల్‌పూర్ గ్రామానికి చెందిన భరత్(26) గురువారం ఉదయం గ్రామ పరిధిలో నుంచి వెళ్తున్న రైలు పట్టాలపై పడుకొని, ఆత్మహత్య చేసుకున్నాడు. అతడు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 16:** మండల పరిధి అవుషాపూర్‌లో ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టును గురువారం మల్కాజిగిరి డీసీపీ జానకి తనిఖీ చేసి పోలీసుల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులకు తగు సూచనలు చేసి అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఘట్‌కేసర్, పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్ల పరిధిల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మకంగా ఉన్న ఘనపూర్ పోలింగ్ స్టేషన్‌ను ఆమె పరిశీలించారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియయోగించుకోవాలని ఆమె సూచించారు. ఇప్పటికే కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డీసీపీ జానకి వెంట ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్ రెడ్డి, ఎస్సై అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.